



# ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**నిస్వార్ధంగా పనిచేస్తూ ప్రజలకు విశిష్ట సేవలు అందించాలి**

**కలెక్టరేట్ నందు గ్రామ పరిపాలనా అధికారులకు పోస్టింగ్ ఆర్డర్ లు అందజేసిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం/అక్షిత బ్యూరో :** నిస్వార్ధంగా పనిచేస్తూ ప్రజలకు విశిష్ట సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ నూతనంగా నియమించిన గ్రామ పరిపాలన అధికారులకు సోమవారం పోస్టింగ్ ఆర్డర్ లను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థను గ్రామ స్థాయిలో ..మిగతా 2లో

www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

మంగళవారం | 16 | సెప్టెంబర్ | 2025 | పేజీలు: 08




# విద్యా సంస్థలంటే దార్శనికత, విలువలు

**గవర్నర్ జి.విష్ణుదేవ్ వర్మ**



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :** విద్యా సంస్థలంటే కేవలం ఇటుకలు ,నిర్మాణాలు కాదని, దార్శనికత, విలువలు శ్రేష్ఠత కోసం నిరంతర ప్రయత్నాల ద్వారా రూపొందించ బడిన జీవన వ్యవస్థలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. సోమవారం ఆయన నల్గొండ జిల్లా, నార్కెట్ పల్లి మండలంలో ఉన్న మహాత్మా గాంధీ విశ్వవిద్యాల య నాలుగవ స్నాతకోత్సవానికి అధ్యక్షత వహించారు. ముందుగా ఆర్ట్స్ కాలేజ్ వద్ద రాష్ట్ర గవర్నర్ పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ కు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ..మిగతా 2లో

విద్యారంగం, పరిశోధన, ఆవిష్కరణలు మరియు సేవా కార్యకలా పాలలో అద్భుతమైన పురోగతి సాధిస్తున్న మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం గ్రామీణ వాతావరణంలో ఉంటూ తెలంగాణ అంతటా గ్రామాల నుండి ఎక్కువ మంది విద్యార్థుల ను ఆకర్షిస్తున్నదని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ. అన్నా రు. చాలామంది మొదటి తరం అభ్యాసకులు, వారు సహజమైన ప్రతిబంధకాల తో ఇక్కడికి వచ్చి అనేక సవాళ్లను ఎదుర్కొంటు న్నారనిఅయినప్పటికీ, మహాత్మా గాంధీ విశ్వ విద్యాలయం వారికి ఎదగడానికి ఒక పోషణ వేదికను నిరంతరం అందిస్తున్నదన్నారు.




## పకడ్బందీగా ప్రజా పాలన వేడుకలు



**కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ జిల్లా కేంద్రంలో ఈనెల 17న నిర్వహించనున్న ప్రజాపాలన వేడుకలకు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. అజాం జాహి గ్రౌండ్స్‌లో నిర్మిస్తున్న కొత్త కలెక్టరేట్ (ఐడిఓసి) ప్రక్క ప్రదేశంలో నిర్వహించనున్న ఈ వేడుకలను పురస్కరించుకుని ..మిగతా 2లో

# అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**కలెక్టర్ హనుమంత రావు**

యాదాద్రి భువనగిరి, అక్షిత న్యూస్ :అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఆదేశించారు. సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల




నుండి 54 అర్జీలను, జిల్లా కలెక్టర్, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డితో కలసి అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. స్టేట్ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 41, జిల్లా పంచాయతీ 4 మున్సిపాలిటీ 3 ..మిగతా 2లో

# సాంకేతిక విద్య అవశ్యం





**డిజిటల్ ఎడ్యుకేషన్ ఎంతో అవసరం**

**పాఠశాల కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభోత్సవం**

**ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి**

**కోదాడ, అక్షిత ప్రతినిధి :** జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం ఎమ్మెల్యే శ్రీమతి నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి,జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించి, మాట్లాడినారు. విద్యార్థులకు నైపుణ్యమైన విద్యను అందించడానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పాఠ్యాంశాల బోధనలో ఏఐ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ విద్య అనుసంధానం చేయాలి అని నేటి పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులకు సాంకేతికత డిజిటల్ ఎడ్యుకేషన్ అవసరమని తెలిపారు. సాంకేతికత ..మిగతా 2లో

## అర్జీలను సత్వరమే పరిష్కరించాలి



**మొదటి పేజీ తరువాయి...**

రోడ్లు భవనాలు 2,జిల్లా శిశు సంక్షేమ , సర్వే ల్యాండ్, లీడ్ బ్యాంక్, హౌసింగ్ శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభారాణి, జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, హౌసింగ్ పిడి విజయసింగ్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా ప్రజా పాలన వేడుకలు

**మొదటి పేజీ తరువాయి...**

సోమవారం కలెక్టర్ కార్యాలయంలో, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, డీసీపీ అంకిత్ కుమార్, ఆదనపు కలెక్టర్ సంధ్యారాణిలతో కలసి సంబంధిత శాఖల అధికారులతో ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్షించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని అన్నారు. ముఖ్య అతిథితో పాటు ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు వస్తున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజాపాలన దినోత్సవ ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పక్కాగా పర్యవేక్షించాలని అన్నారు. వేదిక, సీటింగ్ ఏర్పాట్లు, షామియానా, బారికేడింగ్, శానిటేషన్, సాంస్కృతిక కార్యక్రమాలు, తదితర ఏర్పాట్ల గురించి సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో డిఆర్ ఓ విజయలక్ష్మి, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారరాణి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి



**మొదటి పేజీ తరువాయి...**

బలోపేతం చేసేందుకు ప్రభుత్వం గ్రామాల్లో గ్రామ పరిపాలనా అధికారులను నియమించిందని తెలిపారు. జిల్లాలో 299 క్లస్టర్ లకు గాను 252 మంది అర్హులైన వారికి మెరిట్ ప్రకారం వారి స్వంత మండలం మినహాయించి ఇతర ప్రదేశాల్లో ప్రభుత్వ నిబంధనల మేరకు గ్రామ పరిపాలన అధికారులుగా పోస్టింగు ఇచ్చినట్లు తెలిపారు.గ్రామ పాలన అధికారులు భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చేపట్టిన నూతన రెవెన్యూ చట్టం భూ భారతిని పటిష్టంగా అమలు చేసేందుకు బాధ్యతతో పనిచేయాలని అన్నారు. ప్రజల భూ సమస్యల పరిష్కారం పట్ల నిజాయితీ నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని ఉత్తమ సేవలతో రెవెన్యూ శాఖకు జిల్లాకు మంచి పేరు తేవాలని కలెక్టర్ తెలిపారు.రెవెన్యూ శాఖ ప్రభుత్వంలో చాలా కీలకమని ప్రభుత్వ భూముల సంరక్షణ ప్రైవేటు పట్టా భూముల నిర్వహణ ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్ల జారీ వంటి అనేక కీలక బాధ్యతలు మన వద్ద ఉంటాయని నిబంధనల ప్రకారం ప్రజలకు మెరుగైన సేవలు సకాలంలో అందించాలని ఎక్కడ అవకతవకలకు పాల్పడడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

సిటిజన్ చార్ట్ ప్రకారం ప్రజలకు సకాలంలో సేవలు అందేలా చూడాలని, క్షేత్రస్థాయిలో గ్రామ పాలన అధికారులను నిరంతరం పర్యవేక్షిస్తామని అన్నారు. నేడు నియామక పత్రాలు పొందుతున్న అభ్యర్థులు వెంటనే విధులలో చేరాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో రెవెన్యూ సంఘం జిల్లా అధ్యక్షులు, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి కలెక్టరేట్ ఏవో కారుమంచి శ్రీనివాసరావు నూతన గ్రామ పరిపాలన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా సంస్థలంటే దార్శనికత, విలువలు

**మొదటి పేజీ తరువాయి...**

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, అదనపు కలెక్టర్లు జె శ్రీనివాస్, నారాయణ అమిత్ తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ యూనివర్సిటీ ఇండోర్ స్టేడియం లో నిర్వహించిన నాలుగవ స్నాతకోత్సవానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇండోర్ స్టేడియం వద్ద మొక్కలు నాటారు.



అనంతరం 22 మందికి పీహెచ్ డి అవార్డులను, 57 మందికి గోల్డ్ మెడల్స్ ను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఛాన్స్ లర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ విద్యారంగం, పరిశోధన, ఆవిష్కరణలు మరియు సేవా కార్యకలాపాలలో అద్భుతమైన పురోగతి సాధిస్తున్న మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం గ్రామీణ వాతావరణంలో ఉంటూ తెలంగాణ అంతటా గ్రామాల నుండి ఎక్కువ మంది విద్యార్థులను ఆకర్షిస్తున్నదని అన్నారు. చాలామంది మొదటి తరం అభ్యాసకులు, వారు సహజమైన ప్రతిబంధకాలతో ఇక్కడికి వచ్చి అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారని అయినప్పటికీ, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం వారికి ఎదగడానికి ఒక పోషణ వేదికను నిరంతరం అందిస్తున్నదన్నారు.

అడ్డంకులను అధిగమించి, బాధ్యతాయుతమైన, ఉత్పాదక మరియు విజయవంతమైన పౌరులుగా తమను తాము మార్చుకుంటున్నారని తెలిపారు.

విద్యార్థుల హాజరును బలోపేతం చేయడం, హాస్టల్ మరియు క్యాంపస్ సౌకర్యాలను మెరుగుపరచడం, సమ్మిళిత అభ్యాస వాతావరణాన్ని పెంపొందించడంపై మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం విశ్వవిద్యాలయం చూపుతున్న దృష్టి లోతైన ప్రశంసలకు అర్హమైనదని,గ్రామీణ యువతను ఉద్ధరించడం లో మరియు సమాజంలో అర్థవంతమైన భాగస్వామ్యం కోసం వారిని సిద్ధం చేయడంలో యూనివర్సిటీ పాత్ర నిజంగా ప్రశంసనీయమని కొనియాడారు. ఒక దశాబ్దానికి పైగా, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం జాతి నిర్మాణానికి గణనీయంగా దోహదపడిన గ్రాడ్యుయేట్లను తయారు చేస్తున్నదని, విశ్వవిద్యాలయాన్ని జాతీయ స్థాయి విద్యా సంస్థగా తీర్చిదిద్దడంలో బలమైన పూర్వ విద్యార్థుల నెట్‌వర్క్‌లను పెంపొందించడం కొనసాగించాలని మరియు వారి మద్దతును ఉపయోగించుకోవాలని అన్నారు.న్యాక్ అక్రెడిటేషన్ గుర్తింపులు యునివర్సిటీకి గౌరవాన్ని తీసుకురావడమే కాకుండా సంస్థ పెరుగుతున్న ప్రభావాన్ని కూడా ప్రతిబింబిస్తాయని అన్నారు.

దేశ పురోగతి దాని గొప్ప వనరు - దాని మానవ ప్రతిభ యొక్క స్థిరమైన ఉపయోగంపై ఆధారపడి ఉంటుందని పరిశోధన, అభివృద్ధి మరియు ఆవిష్కరణలు దీనికి కీలకమని అన్నారు.కోవిడ్-19 మహమ్మారి సవాలుతో కూడిన సమయంలో, ముఖ్యంగా వ్యాక్సిన్ అభివృద్ధి మరియు ప్రపంచ ఆరోగ్య మద్దతులో భారతదేశం సాధించిన విజయాలు మన బలాన్ని ప్రదర్శించాయని, ప్రస్తుతం భారతదేశం బహుళ రంగాలలో రాణిస్తోందని, గ్రామీణ ప్రాంతాలతో సహా విశ్వవిద్యాలయాలు యువ మనస్సులను సృజనాత్మకత మరియు ఆవిష్కరణలతో పెంపొందిస్తాయి కాబట్టి ఇటువంటి విజయాలు సాధ్యమవుతాయని చెప్పారు. భారతదేశం ఇప్పుడు ప్రపంచంలోనే నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించి ఐదు ట్రిలియన్ డాలర్ల మైలురాయి వైపు క్రమంగా ముందుకు సాగుతోందని త్వరలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించ డానికి సిద్ధంగా ఉందని అన్నారు.అభివృద్ధి సమాజంలోని ప్రతి వర్గానికి చేరినప్పుడే ఈ పెరుగుదల అర్థవంతంగా ఉంటుందని, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం వంటి విశ్వవిద్యాలయాలు సమ్మిళిత వృద్ధికి కీలకంగా మారుతుందని, గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్‌లో భారతదేశం ర్యాంక్ 2015లో 81వ స్థానంలో ఉండగా ఇటీవలి సంవత్సరాలలో 39వ స్థానానికి మెరుగుపడిందని గమనించడం సంతోషంగా ఉందని, ఈ పురోగతి పెరుగుతున్న ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్‌ను ప్రతిబింబిస్తుందన్నారు. ఈ విశ్వవిద్యాలయం వంటి సంస్థలు విద్యార్థులను కొత్త సాంకేతికతలకు, ముఖ్యంగా పరిశ్రమలు, విద్య మరియు ఉపాధిని పునర్నిర్మించడానికి సిద్ధంగా ఉన్న కృత్రిమ మేధస్సుకు సిద్ధం చేయాలని కోరారు.డాక్టర్ ఎ.పి.జె. అబ్దుల్ కలాం చెప్పినట్లుగా: "కలలు కనండి, కలలు ఆలోచనలుగా రూపాంతరం చెందుతాయి మరియు ఆలోచనలు కార్యరూపం దాలుస్తా యన్నారు."ప్రతి ఒక్కరు వీటిని పాటించాలని సూచించారు.హైదరాబాద్ ఐఐటీ డైరెక్టర్ బిఎస్ మూర్తి మాట్లాడుతూ దేశంలోని ప్రతి విశ్వవిద్యాలయం పరిశోధనలను ప్రోత్సహించాలని ఇంజనీరింగ్ విభాగంలో చేయూతనివ్వాలని అన్నారు ప్రతి విద్యార్థి చదివే సబ్జెక్టులో డిగ్రీ తనకి ఇష్టమైన అంశంలో సైతం మరో డిగ్రీ సాధించాలని ఆకాంక్షించారు. విశ్వవిద్యాలయ విద్యార్థులు నూతన ఆవిష్కరణ లపై దృష్టి సారించాలని అన్నారు. ఇంజనీరింగ్ విద్య విద్యార్థులను ఉత్పాదకతవైపు అభివృద్ధి చేయడమే కాకుండా దేశ అభివృద్ధికి ఉపయోగపడుతుందన్నారు నీకోసం మీరు పని చేయకుండా ప్రజల కోసం పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఖాజా అల్తాఫ్ హుస్సేన్, రిజిస్ట్రార్ అల్వాల రవి మాట్లాడారు. గవర్నర్ ఏడిసి భవాని ప్రసాద్, రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి దేవసేన, యూనివర్సిటీ అధ్యాపక బృందం, తదితరులు, ఈ కార్యక్రమానికి హాజరు కాగా, నల్గొండ పార్లమెంటు సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి రాష్ట్ర గవర్నర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తదితరులు ఉన్నారు. కాన్వకేషన్ లో ఉన్నత విద్యాశాఖ కమిషనర్ ఐఏఎస్ దేవసేన, నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మహాత్మా గాంధీ యూనివర్సిటీ తొలి వీసి ప్రొఫెసర్ గంగాధర్, పూర్వ రిజిస్ట్రర్లు ప్రొఫెసర్ నరేందర్ రెడ్డి ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ తోపాటు ఎం జి యు రిజిస్టర్ ప్రొఫెసర్ అల్వాల రవి పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ జి ఉపేందర్ రెడ్డి అసిస్టెంట్ పరీక్షల నియంత్రణ అధికారి లక్ష్మీప్రభ సంధ్యారాణి, ప్రవళిక, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ ప్రొఫెసర్ ప్రొఫెసర్ ఆకుల రవి , ఐక్యుఏసి డైరెక్టర్ డాక్టర్ మిర్యాల రమేష్ కుమార్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పి మద్దిలేటి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బి ధర్మానాయక్, యూనివర్సిటీ వివిధ విభాగాల డీన్స్ ప్రొఫెసర్ కొప్పుల అంజిరెడ్డి ప్రొఫెసర్ రేఖ, యూనివర్సిటీ వివిధ విభాగాల అధికారులు యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపల్, యూనివర్సిటీ అనుబంధ కళాశాలల కరస్పాండెంట్లు, ప్రిన్సిపల్, కాన్వకేషన్ బంగారు పథకాల దాతలు తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక విద్య అవశ్యం

**మొదటి పేజీ తరువాయి...**

నైపుణ్యమైన విద్య కోసం డి ఎం ఎఫ్ టి'డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ ట్రస్ట్' నిధుల ద్వారా పాఠశాలలో ఏర్పాటుచేసిన కంప్యూటర్ ల్యాబ్ ను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థితికి ఎదగాలని కోరారు. ప్రతి విద్యార్థికి కంప్యూటర్ బేసిక్ లెర్నింగ్ కోసం మాస్టర్ ట్రైనీ స్ ద్వారా హ్యాండ్ బుక్ ను అందించనున్నట్లు తెలిపారు. పాఠశాలలో సాంకేతికత విద్యాభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి జిల్లా కలెక్టర్ చేస్తున్న కృషికి కోదాడ మండల విద్యాధికారి ఎండి.సలీం షరీఫ్ కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. ఉపాధ్యాయుల సమిష్టి కృషి తో పాఠశాల విద్య అభివృద్ధి కోసం మరింతగా కృషి చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డిఓ సూర్యనారాయణ, ఎమ్మార్వో వాజిద్అలీ, కోదాడ మున్సిపల్ కమిషనర్



రమాదేవి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, పీసీసీ డెలిగేట్ సభ్యులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజలు సమర్పించిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి





**రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్**

**రంగారెడ్డి, అక్షిత ప్రతినిధి :** రంగారెడ్డిజిల్లా ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీనివాస్, సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమ వారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమవేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీనివాస్, డీఆర్ఓ సంగీతతో కలిసిస్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులను సంబం ధిత జిల్లా అధికారులు సత్వర పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (33) ఫిర్యాదులు వచ్చాయని,

వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ శాఖ 25, ఇతర శాఖలకు 08, మొత్తం 33 దరఖస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీనివాస్,

జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ అక్రమ అరెస్టులకు భయపడేది లేదు



**వరంగల్, అక్షిత బ్యూరో :** సోమవారం స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గం, రఘునాథపల్లి మండలం రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేస్తూ, మూడో విడత పాదయాత్రను చేపట్టినే స్టేషన్ ఘన్ పూర్ మాజీ శాసన సభ్యులు తాటికొండ రాజయ్య ని హన్మకొండలోని వారి నివాసంలో కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా హౌస్ అరెస్ట్ చేసి నిర్బంధించినందుకు నిరసనగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆందోళన చేపట్టి, సంఘీభావం తెల్పిన వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ ఫిరాయింపు ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కాంగ్రెస్ ప్రభుత్వం , పోలీసులతో ఎన్ని కుట్రలు పన్నినా రైతుల కోసం రాజయ్య చేపట్టిన పాదయాత్రను అడ్డుకోలేరని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మైత్రి ఫౌండేషన్ సభ్యులచే ఉపాధ్యాయులకు సన్మానం

**విద్యార్థి భివృద్ధి పునాది గురువుతోనే సాధ్యం**

**ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివి..**

**బట్టు కెవల్ పంత్**





**కోదాడ అక్షిత ప్రతినిధి** చిలుకూరు మండలం రామాపురం గ్రామం అంబేద్కర్ కాలని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మాన కార్యక్రమంనిర్వహించారు. ఫౌండేషన్ ఉపాధ్యక్షులు బట్టు కెవల్ పంతు మాట్లాడుతూ విద్యతోనే ప్రతి ఒక్కరూ రాణించటం జరుగుతుందని.... విద్య నేర్పిన గురువును,జన్మనిచ్చిన తల్లిదండ్రులను ఎన్నటికీ మరవకూడదని విద్యార్థులకు తెలియజేశారు. కార్యదర్శి నరేష్ మాట్లాడుతూ పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి తమ ఫౌండేషన్ అండగా ఉంటుందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహి స్తామని తెలిపారు అనంతరం బట్టు కేవల్ వంతు శాలువా మెమొంటోలతో ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ రాయబారపు వెంకటరమణ,ప్రధానోపాధ్యాయురాలు అందె భవాని,మీసాల. లింగయ్య, ప్రాథమిక పాఠశాల ఎయంసి మాజీ చైర్మన్ నిదానపు సోమయ్య, ఫౌండేషన్ కోశాధికారి అంజి, కార్యదర్శి బెల్లంకొండ నరేష్,ప్రచార కార్యదర్శి షేక్ మీరా,సభ్యులు ,కోత్తపల్లి. రాము,ఆరె. విరేంద్ర కుమార్ పాఠశాల ఉపాధ్యాయులు డి. రామ్మూర్తి,డి. విరబాబు ,వి. స్వాతి. యం. శాంతి, విద్యార్థులు పాల్గొన్నారు.

# సెంట్రింగ్ మెటీరియల్ దొంగలు పట్టుబడి పోలీసులకు అప్పగింత



**కాప్రా, అక్షిత న్యూస్ /అల్వాల్** జోన్‌లో సెంట్రింగ్ మెటీరియల్ దొంగల అరెస్ట్. ఇటీవలి కాలంలో అల్వాల్ జోన్ పరిధిలో సెంట్రింగ్ మెటీరియల్ దొంగతనాలు ఎక్కువ కావడంతో సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు కాపలా కాసారు. శనివారం అర్ధరాత్రి 3 గంటల సమయంలో మున్సిపల్ చెత్త బండ్లతో వచ్చిన దొంగలుఆడ, మగలు కలిసి సెంట్రింగ్ డబ్బాలను లోడ్ చేస్తుండగా ఐదుగురిని పట్టుకొని పోలీసులకు అప్పగించారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు సెంట్రల్ కమిటీ అధ్యక్షులు పి. కృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎండి. చాంద్ పాషా, కోశాధికారి సి. విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి ఏ. యాదగిరి అల్వాల్ పోలీస్ స్టేషన్‌కి వెళ్లి సిపి గారితో సమావేశమయ్యారు. దొరికిన దొంగలపై తగిన చర్యలు తీసుకుంటామని సిపి హామీ ఇచ్చారు. అదే విధంగా సోమవారం సాయంత్రం 4 గంటలకు కూడా కమిటీ సభ్యులు మళ్లీ పోలీస్ స్టేషన్‌కి వెళ్లి వివరాలు చర్చించారు. మంగళవారం ఉదయం 10 గంటలకు మళ్లీ పోలీస్ స్టేషన్ వద్ద సభ్యులు అందరూ ఐక్యతతో హాజరు కావాలని అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది.

# చల్లా నర్సింహారెడ్డి జన్మదిన వేడుకలలో పాల్గొన్న ప్రముఖులు..





**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టీయుఎఫ్ఐడీసీ చైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం రోజు శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని 124 ఆల్విన్ కాలనీ డివిజన్, హైదర్ నగర్ డివిజన్, మియాపూర్ డివిజన్, హఫీజ్ పేట్ డివిజన్, కొండాపూర్, శేరిలింగంపల్లి డివిజన్ డివిజన్ లలో టిపీసీసీ లేబర్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్, స్టాండింగ్ కమిటీ సభ్యులు, మాధాపూర్ డివిజన్ కార్పొరేటర్ వి. జగదీశ్వర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై బర్త్ డే కేక్ లు కట్ చేసి అంగ రంగ వైభవంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా జన్మదినవేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, నాయకరాళ్ళు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, టీపీసీసీ లేబర్ సెల్ నాయకులు,నాయకురాళ్ళు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, నాయకురాళ్ళు కార్యకర్తలు అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు తదనంతరం అందరూ కలిసి మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని చంద్ర గార్డెన్ నందు నిర్వహించిన జన్మదిన వేడుకల్లో పాల్గొనటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు, నాయకులు మధుయాష్కి గౌడ్ ,స్పోర్ట్స్ చైర్మన్ మరియు రంగారెడ్డి జిల్లా ఇంఛార్జ్ శివసేన రెడ్డి ,నియోజకవర్గం నాయకులు,టీపీసీసీ లేబర్ సెల్ నాయకులు,మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకులు ,డివిజన్ అధ్యక్షులు,డీసీసీ నాయకులతో కలిసి పాల్గొన్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్

## అంగన్వాడీ సమస్యలను పరిష్కరించాలని మాజీ మంత్రి, సబితమ్మ కు మెమోరాండం అందజేత



**రంగారెడ్డి, అక్షిత ప్రతినిధి :** అంగన్వాడి మహేశ్వరం ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే సబిత ఇంద్ర రెడ్డిని కలిసి సోమవారం మెమోరడం ఇవ్వడం జరిగింది ఎమ్మెల్యే సబితా స్పందిస్తూ అంగన్వాడి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని అసెంబ్లీలో మాట్లాడతాను అన్నారు. మెమోరెండా ఇచ్చిన అనంతరం ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు ముందు రాస్తారోకో చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు స్థానిక మహిళ జిల్లా కన్వీనర్ కవిత,కందుకూరు మండలం కన్వీనర్ శ్రీనివాస్, మండల నాయకులు శేఖర్, ప్రాజెక్టు లీడర్స్ లక్ష్మి, సుమతి, తేజ,రాణి, రాధిక, బాలమని, అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలి..

### కలెక్టరేట్ కార్యాలయం ముందు సీపీఐఎం నాయకుల ధర్నా..




**మేడ్చల్,అక్షిత బ్యూరో :** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల పరంగా అర్హులైన వారందరికి కొత్త పెన్షన్లు ఇవ్వడంతో పాటు దివ్యాంగులకు 6 వేలు, ఇతర పెన్షన్లు 4 వేలకు పెంచాలని డిమాండ్ చేస్తూ..అంతాయిపల్లిలోని మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద సీపీఐ ఎం నాయకులు ధర్నా నిర్వహించారు. కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం ఇచ్చిన వాగ్దానాన్ని అమలు పర్చాలని కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లాసిపిఎం నాయకులు మాట్లాడుతూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, ఇతరులకు పెన్షన్లు కొత్తవి అందక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారన్నారు. ప్రజా పాలనలో దరఖాస్తులను పెట్టి సంవత్సరంన్నర పూర్తయినా ఇప్పటికీ అమలు కాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తాను ఇచ్చిన వాగ్దానం మేరకు వెంటనే అర్హులైన వారందరికీ కొత్త పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే పెన్షన్లు వికలాంగులకు 3వేల 16 నుండి 6వేలకు, ఇతర పెన్షన్లు 2వేల 16 నుండి 4వేలకు పెంచుతామని కాంగ్రెస్ వాగ్దానం చేసించేసిందని, ఇచ్చిన వాగ్దానం ప్రకారం పెనలను తక్షణమే పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్, సీఐటీయు చంద్రశేఖర్, అశోక్, సిపిఎం జిల్లా కార్యదర్శి సత్యం, మేడ్చల్ మండల కార్యదర్శి నరేష్, సీఐటియు మండల సెక్రటరీ కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

# అండర్ 14,17 బాలుర మరియు బాలికల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కబడ్డీ సెలక్షన్ ప్రారంభించిన ఎమ్మెల్యే




**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:** తిరుమలగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో తుంగతుర్తి నియోజక వర్గస్థాయి అండర్ 14 అండర్ 17 బాలుర మరియు బాలికల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కబడ్డీ సెలక్షన్స్ అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శాసన సభ్యులు మందుల సామేల్ ఆటల పోటీలను ప్రారంభించారు. శాసనసభ్యులు మందుల సామేల్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్నటువంటి అన్ని పాఠశాలల్లో విద్యతో పాటు క్రీడలకు కూడా సంపూర్ణంగా ప్రోత్సహిస్తారని క్రీడలకు అవసరమైన దుస్తులు మరి ఇతర అవసరాలకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. తిరుమలగిరి లో నూతన ప్రభుత్వం కళాశాలను ఏర్పాటు చేయడం కళాశాలలో అడ్మిషన్ చేరడం ఆనందంగా ఉందని త్వరలో నూతన భవనాన్ని కూడా కట్టిసా నని హామీ ఇచ్చారు. జడ్పి హెచ్ ఎస్ తిరుమలగిరి ఫలితాల్లో మరియు విద్యార్థుల సంఖ్యలో రాష్ట్రం లోనే పేరొందినదని రాబోయే రోజుల్లో మరింత ఉత్తమ ర్యాంకులు సాధించాలని కోరారు.



కార్యక్రమం లో మండల విద్యాశాఖాధికారి ఐ శాంతయ్య ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామెర శ్రీనివాస్, డి సి సి బి చైర్మన్ గుడిపాటి సైదులు, పి ఏ సి ఎస్ చైర్మన్ మూల అశోక్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యెల్సోజు నరేష్, ఏ ఏ పి సి చైర్మన్ కొంపెల్లి ఉమ పాల్గొన్నారు. ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ కె యకయ్య, పాఠశాల పీ.డీ చింత కుంట్ల అంబేద్కర్ సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు మల్లేష్, యకయ్య , యాదయ్య , రమేష్, మహేష్, సామెత కల్పన మరియు వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్,తుంగతుర్తి నియోజకవర్గం ప్రెస్ ఇన్చార్జి కందుకూరి లక్ష్మయ్య , మైనార్టీ సెల్ అధ్యక్షులు ఆఫీస్, చింతకాయల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన...

### విద్యార్థుల ప్రగతిలో తల్లిదండ్రుల పాత్ర చాలా గొప్పది.వసతి గృహ సంక్షేమ అధికారి.లావణ్య..




**మేడ్చల్, అక్షిత బ్యూరో :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి వినోద్ కుమార్ ఆదేశాల మేరకు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిది దుండిగల్ ఎస్సీ గర్ల్స్ హాస్టల్ లో విద్యార్థుల తల్లిదండ్రులకు సమావేశం వసతి గృహ సంక్షేమ అధికారి.లావణ్య ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.అనంతరం లావణ్య.మాట్లాడుతూ..విద్యార్థుల ప్రగతిలో తల్లి దండ్రుల పాత్ర చాలా గొప్పదని విద్యార్థులు చదువు పట్ల విలువల పట్ల ప్రత్యేక శ్రద్ధ కలిగి నడుచుకొనుటలో విద్యార్థులను తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు వసతిలో సంక్షేమ అధికారులు సమన్వయంతో పనిచేసి విద్యార్థుల అభివృద్ధిలో బాగాస్వాములు కావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ వసతి గృహ హాస్టల్లో విద్యార్థులకు అన్ని రకాల వసతులు ప్రభుత్వ సహకారంతో కల్పిస్తున్నామని వాటిని వినియోగించుకొని శ్రద్ధగా చదివి ప్రయోజకులు అవ్వాలని ఈ హాస్టల్ లో జరిగిన విద్యార్థులు గొప్ప గొప్ప ఉద్యోగాలు చేస్తూ స్థిరపడ్డారని తెలియజేశారు

ఈ సమావేశానికి హాజరైనటువంటి తల్లిదండ్రులు తమ పిల్లలకు ప్రభుత్వం కల్పిస్తున్నా హాస్టల్ వసతి మరియు సౌకర్యాలు బట్టి ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. బయట ప్రవేట్ హాస్ట ల్లో ఉంటే ప్రతి నెలకి 5000 వేలు నుంచి 6000 రూపాయలు ఖర్చు చేయాలిసి వచ్చేది, అంత స్తోమత లేని మాకు ఉచితంగా వసతి గృహం సౌకర్యాలు అన్ని కల్పిస్తున్నారు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ పేరెంట్స్ కమిటీ మెంబర్స్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ తులసి కృష్ణ. విద్యార్థులు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

## కళారత్న అవార్డు అందుకున్న పిన్నింటి రత్నం




**కొమురవెల్లి అక్షిత న్యూస్:**తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో శివతేజ జానపద సాంస్కృతిక కళా సంస్థ ఆధ్వర్యంలో జనగామ జిల్లా కేంద్రంలో నిర్వహించిన జానపద కళోత్సవాల సందర్భంగా కొమురవెల్లి మండలం అయినాపూర్ గ్రామానికి చెందిన తెలంగాణ సాంస్కృతిక సారధి కవి గాయకులు పిన్నింటి రత్నం సాంస్కృతిక సారధి కళా రంగంలో చేస్తున్న సేవలకు కళా రత్న అవార్ట్ ప్రధానోత్సవం చేశారు. సందర్భంగా అవార్డు గ్రహీత పిన్నింటి రత్నం మాట్లాడుతూ ప్రతి ఏటా వివిధ రంగాలకు సేవలందించిన వారిని గుర్తించి అవార్డులు ప్రధానం చేస్తారని నాకు సామాజిక సాంస్కృతిక రచయితల విభాగంలో పిల్లిట్ల యాదగిరి స్మారక ఈ కళారత్న అవార్డు అందజేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివతేజ జానపద సాంస్కృతిక కళా సంస్థ అధ్యక్షులు పి ఉమాపతి,సామాజిక వేత్త సాధిక్ అలీ, కరెన్సీ నోట్ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు జేరిపోతుల పరుశురాం, జనగామ రచయితల సంఘం అధ్యక్షులు నక్క సురేష్ జిల్లా కవులు కళాకారుల అధ్యక్షులు జి కృష్ణ, సాంస్కృతిక సారథి గట్టగల్ల సంజీవ, రాగ సుధా కళామండలి గజవెల్లి ప్రతాప్, గడ్డం రాజు, గజవెల్లి శివాజీ, గజవెల్లి రాజశేఖర్, గోవర్ధన్ తదితర కళాకారులు పాల్గొన్నారు, ఈ అవార్డు రావడం పట్ల జిల్లా కవులు కళాకారులు సాహితీవేత్తలు హర్షం వ్యక్తం చేశారు

# అర్హులైన ప్రతి పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తాం

**ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి.**

**నడిగూడెం, అక్షిత న్యూస్:** రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని కోదాడ ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు.సోమవారం నడిగూడెం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 5 లక్షల రూపాయలతో నిర్మించిన మోడల్ ఇంది ఎరమ్మ ఇంటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని, గత టిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలో రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోవడంతో రేషన్ కార్డు లేని ప్రతి నిరుపేదకు నూతన రేషన్ కార్డులు మంజూరు చేసిందని తెలిపారు.ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేరే విధంగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని అన్నారు. అనంత రం నమూనా ఇందిరమ్మ ఇంటి ఆవరణంలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్, జిల్లా హౌసింగ్ పీడీ సిద్ధార్థ, డిఈ ఎండి జబ్బార్,తహశీల్దార్ రామకృష్ణారెడ్డి, ఎంపీడీవో మల్సూర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి,గృహ నిర్మాణ శాఖ ఏఈలు జై మూర్తి, లలిత, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.





# నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుల స్ఫూర్తితో మనువాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపు**

**యాదాద్రి భువనగిరి అక్షిత న్యూస్ :** స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని హిందూ ముస్లింల ప్రజల మధ్యన జరిగిన మత ఘర్షణగా చిత్రీకరించ డానికి మతోన్మాద బిజెపి ప్రయత్నిస్తుందని నాటి చరిత్రనే పూర్తిగా వక్రీకరిస్తుందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా విమర్శించినారు. నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుల స్ఫూర్తితో మనువాదానికి, మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

సోమవారం భువనగిరి మండల పరిధిలోని నందనం గ్రామంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల్లో భాగంగా ఆనాటి పోరాటయోధుడు అమరజీవి కామ్రేడ్ కొల్లూరి పోచయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించిన అనంతరం వారి సతీమణి చంద్రమ్మ సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా నర్సింహ్మా పాల్గొన్నారుఆనాడు హైదరాబాద్ సంస్థానంలోని తెలంగాణ పల్లెల్లో భూసాముల, జమీందారుల, జాగిర్దారుల దోపిడీ, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం అన్ని వర్గాల ప్రజలు కుల మతాలక తీతంగా సాయుధ రైతాంగ పోరాటం జరిగిందని తెలిపారు. సాయుధ రైతాంగ పోరాటంలో కమ్యూని స్టులు ముందుండి ఉద్యమాన్ని నడిపి తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారని తెలియజేశారు. ప్రధానంగా గ్రామాలలో భూస్వాములు, జమీందార్లు, దేశ్ముకుల దోపిడీకి అణిచివేతకు వ్యతిరేకంగా దున్నేవాడికి భూమి కావాలని, భూస్వాముల దగ్గర ఉన్న భూములను





పేదలకు పంచాలని, వెట్టి చాకిరి పోవాలని సబ్బండ జాతులతో పాటు వృత్తిదారులను ఐక్యం చేసి పోరాడిన చరిత్ర ఎర్ర జెండాలదని అన్నారు. తెలుగు భాష అభివృద్ధి కోసం, కౌలుదారులకు రక్షణ కల్పించాలని, శిస్తును రద్దు చేయాలని ఉద్యమించిన చరిత్ర కూడా కమ్యూనిస్టులకు ఉన్నదని అన్నారు. ఆనాడు రైతాంగాన్ని దోచుకున్న భూస్వాములు, ప్రజలు పీడించినవారు దొరలు కూడా హిందువులేనని వీరికి అండగా నిలిచినా రజాకారులనేత ఖాసిం రజ్వీ ముస్లిం మతోన్మాదని, నిరంకుశ నిజాం రాజు కూడా ముస్లిమేనని హిందూ భూస్వాములు, ముస్లిం రాజు, రజాకార్లూలు కలిసి తెలంగాణ ప్రజలను పీడించడానికి దోపిడీ చేయడానికి మతం అడ్డు రాలేదని పరస్పరం బాగా సహకరించుకున్నారని తెలిపారు. వీరి దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన ప్రజలు మత భేదాలు పక్కనపెట్టి ఐక్యంగా తిరగబడ్డారని ఈ చరిత్రను బిజెపి తెలుసుకోవాలని అన్నారు. నాటి పోరాటంలో బలైన మమ్మద్ బందగి, కలం యోధుడు సోయాబుల్లాఖాన్, మఖ్దుం మోహినుద్దీన్ లాంటివారు ముస్లింలేనని తెలిపారు. నాటి పోరాటంలో బిజెపి, ఆర్ఎస్ఎస్ పాత్రలేదని ఏనాడు ఉద్యమంలో పాల్గొనలేదని అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య , మాజీ మండల కార్యదర్శి బొల్లెపల్లి కుమార్ , మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, మండల నాయకులు గునుగుంట్ల శ్రీనివాస్, జిట్ట అంజిరెడ్డి, కొండపురం యాదగిరి, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి కొల్లూరి సిద్దిరాజు, గ్రామ మాజీ సర్పంచ్ మోలుగు రాములమ్మ , గ్రామ నాయకులు, ప్రజలు కొండపురం పౌల్, సింగిరెడ్డి భూపాల్ రెడ్డి, కొండపురం శ్రీను, పొట్ట పెంటయ్య, మోలుగు బిక్షపతి, నాగరాజు, కొండపురం భాగ్యలక్ష్మి, కిష్టమ్మ, పద్మ, అల్లంపెల్లి సుగుణ, పోలపాక గణేష్, కొల్లూరి రాణి తదితరులు పాల్గొన్నారు.

## స్నేహ బంధాన్ని చాటుకున్న చిన్ననాటి మిత్రులు

**రంగా రెడ్డి అక్షిత ప్రతినిధి :** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యాచారం మండల పరిధిలో మేడిపల్లి పాఠశాల ఎస్ఎస్సి 1999-2000 బ్యాచ్ జిల్లా పరిషత్ మేడిపల్లి ఉన్నత పాఠశాల 1999-2000 పదో తరగతికి చెందిన పూర్వ విద్యార్థులు స్నేహ బంధాన్ని చాటుకున్నారు. గత నెల 17న రోడ్డు ప్రమాదం లో తీవ్ర గాయాలు అయినా సూరిగి యాదయ్య ప్రమాదవశత్తు సాగర్ రోడ్డు లో గునగల్ వద్ద ఆక్సిడెంట్ లో క్రిందపడి తీవ్ర గాయలతో కోమాలో ఉన్నాడు.తమతో పాటు చిన్నప్పటి నుండి కలిసి చదువుకున్న స్నేహితుడికి ఇలా జరిగిందని చలించిన చిన్న నాటి స్నేహితులు, కుటుంబాన్ని ఆదుకోవాలని, సంకల్పంతో మిత్రులందరూ కలిసి వారి కుటుంబ సభ్యులకు తమ బాధ్యతగా 1,75,000 ఒక్క లక్ష డెబ్బయి ఐదురూ పాయల ఆర్థిక సహాయం అందజేసి, తొందరగా కోలుకోవాలని భగవంతుని కోరుకుంటూ, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి పరమర్శించటమైనది.



## ఓబీసీటీ పై విద్యార్థులకు అవగాహన సదస్సు

**మేడ్చల్, అక్షిత ప్రతినిధి :** జాతీయ బాలల ఓబీసీటీ అవగాహనలో భాగంగా, మెడిసిటి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ పిల్లల వైద్య విభాగం ఆధ్వర్యంలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థుల కోసం సోమవారం అలియాబాద్ కేంద్రంలోని దక్ష స్కూల్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల ప్రాథమిక అవగాహన, ఆహారపు అలవాట్లు, శారీరక వ్యాయామం, ఓబీసీటీ గురించి తెలుసుకోవడానికి ప్రశ్నాపత్రం అందజేశారు. జూనియర్ డాక్టర్లు ఆరోగ్యకరమైన జీవన శైలి, అనారోగ్యకరమైన అలవాట్ల మధ్య తేడాలను చూపుతూ, జంక్ ఫుడ్ దుష్ప్రభావాలు, సమతుల్య ఆహారం ప్రయోజనాలను ప్రతిబింబించే నాటికను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు పెడియాట్రిక్ హెచ్ ఓ డి సుదర్శన్ రాజ్, ప్రొఫెసర్ సుమతి, మహిత, ప్రీతీ, అరవింద్, బద్రి, కళాశాల సింబంధి డైరెక్టర్ శివ శంకర్, విద్యార్థిలు, మార్కెటింగ్ సత్యనారాయణ, నవీన్, రాజు పాల్గొన్నారు.



## ప్రహరి గోడ కూలి ఒకరు మృతి, ఆరుగురికి గాయాలు

**మేడ్చల్, అక్షిత ప్రతినిధి:** గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలో విషాదం చోటు చేసుకుంది. ప్రహరీ గోడ కూలి ఒకరు మృతి చెందగా మరో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల వివరాల ప్రకారం ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని వీ కన్వెన్షన్ హాల్ పహారి గోడ సోమవారం ఉదయం తెల్లవారుజామున కూలింది. దీంతో గోడకు అనుకొని అపర్ణ ఆర్ఎంసి కంపెనీ లో పనిచేస్తున్న కార్మికులు షెడ్లు వేసుకొని నివాసం ఉంటున్నారు. ఒక్కసారి గా షెడ్లపై గోడ కూలడంతో అందులో నిద్రిస్తున్న కార్మికుల లో పై పడడంతో ఒకరు మృతి చెందగా మరో ఆరుగురికి గాయాలయ్యాయి.మృతుడు ఒరిస్సా కు చెందిన గగన్ కుమార్ బిస్వాల్ (56) గా పేట్ బషీరాబాద్ పోలీసులు గుర్తించారు. గాయాలైన రాజన్ కుమార్, ప్రకాష్ చత్రి, కర్మ సింగ్, సుధ, చందన్ కుమార్, ప్రశాంత్ లను స్థానిక ఆసుపత్రికి తరలించారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY


# జిఎస్టి రద్దుతో అన్ని వర్గాల ప్రజలకు మేలు.



**కోదాడ అక్షిత ప్రతినిధి** భారతీయ జీవిత బీమా ఏజెంట్ల సమాఖ్య 'లియాఫీ' పోరాటాల ఫలితంగానే ఇన్సూరెన్స్ పై ప్రభుత్వం జీఎస్టీ రద్దు చేసిందని ఆ సంఘం కోదాడ అధ్యక్షులు కంజుల మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని ఎల్ఐసి కార్యాలయంలో ప్రభుత్వం ఇన్సూరెన్స్ పై జిఎస్టి రద్దు చేసిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ బ్రాంచ్ మేనేజర్ రమేష్ రెడ్డి, ఏజెంట్లతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకొని సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము సంఘం పక్షాన ఎన్నో ఏళ్లుగా ఢిల్లీ నుంచి గల్లీ వరకు జిఎస్టి రద్దుకై రాజీలేని పోరాటాలు చేశామని గుర్తు చేశారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా భారత ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ జాయింట్ సెక్రెటరీ కొప్పోజు సూర్యనారాయణ, బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి వట్టికూటి మల్లేష్, కోశాధికారి సొందు మియా, మేనేజర్ రమేష్ రెడ్డి, రాము, సైదులు, కన్నయ్య, శంకర్, కంబాల శ్రీనివాస్, సైదిరెడ్డి, బొడ్ల మదన్మోహన్ రావు, గురుమూర్తి, అహ్మద్ అలీ,కడారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్,మేనేజ్ మెంట్ విద్యార్థులు నిరసన.



**యాదాద్రి భువనగిరి అక్షిత న్యూస్ :**
ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల కోసం వెంటనే ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి. విద్యార్థుల డిమాండ్. లేదంటే తిరుపతికి బంధు ఇలాగే కొనసాగుతుందని హెచ్చరించారు.మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదిన సందర్భంగా ఇంజనీర్స్ డే ను జరుపుకుంటారు. కానీ ఈ రోజు ప్రభుత్వ మొండి వైఖరితో ఫి రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ లు గత నాలుగు సంవత్సరాలుగా ఇవ్వని కారణంగా ఈ రోజు మోక్షగుండం విశ్వేశ్వరయ్య గుర్తుగా జరుపుకునే ఇంజనీర్స్ డే ను బ్లాక్ డే గా జరుపుకుంటున్న దుకు చింతిస్తున్నాము అని వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా మానవహారంగా విద్యార్థులు ఈ రోజు నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో యాజమాన్యం మరియు ప్రిన్సిపల్ అధ్యాపక బృందం విద్యార్థులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# వర్కింగ్ జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇళ్లు

## టీయూడబ్ల్యుజే ఐజేయూ కమిటీ వినతి

## భువనగిరి ఎమ్మెల్యే కుంభం హామీ



**యాదాద్రి భువనగిరి అక్షిత న్యూస్ :**
వర్కింగ్‌జర్నలిస్టులందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తానని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి హామీ ఇచ్చారు. సోమవారం భువనగిరిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టీయూడబ్ల్యుజే ఐజెయూ కమిటీ జిల్లా అధ్యక్షులు యంబ నర్సింహులు ఆధ్వర్యంలో ప్రతినిధులు కుంభంను కలిసి వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. పేద, మధ్య తరగతి వర్గాలకు చెందిన వారే అత్యధికంగా జర్నలిస్టుల వృత్తిలో ఉన్నారని వివరించారు. అక్రిడేషన్‌తో సంబంధం లేకుండా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారందరికి ఇళ్లు మంజూరు చేయాలని విజప్తి చేశారు. ప్రభుత్వం పేదలకు ఇస్తున్న ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల జాబితాలో జర్నలిస్టులకు ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. డివిజన్ కేంద్రం నుంచి మున్సిపాలిటీ కొనసాగు తున్న భువనగిరి జిల్లా కేంద్రంలో దశాబ్ధాలుగా పనిచేస్తున్న వారికి ఒక్కరికి కూడా ప్రభుత్వం గతంలో ఇల్లు మంజూరు చేయలేదన్నారు. అలాగే అన్ని మండలాల్లో ఉన్న జర్నలిస్టులు కొన్నేళ్లుగా ఇళ్ల కోసం ఎదురు చూస్తున్నారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తన నియోజకవర్గంలో ఉన్న జర్నలిస్టులకు రెండవ విడుత ఇందిరమ్మ జాబితాలో ఇళ్లు మంజూరు చేస్తానన్నారు. నిరంతరం ప్రజా సమస్యల పై అలుపెరుగకుండా శ్రమిస్తున్న జర్నలిస్టులందరికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. జర్నలిస్టుల న్యాయమైన కోర్కెలనుప్రభుత్వ పరంగా తీర్చడానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామి ఇచ్చారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యుజే (ఐజేయూ) ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త భట్టు రామచంద్రయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, యూనియన్ ప్రతినిధులు కందుకూరి సోమయ్య, పాశం నవీన్, పత్తిపాటి ఆనంద్, ఆరె కుమార్, ఎండీ జమాలోద్దీన్, బొడిగిదిలిప్, సతీష్, ముద్దం ఉదయ్‌రెడ్డి, మెరుగు అనిల్, ఎండీ జాకీర్,శత్రునాయక్,కనక బాలకృష్ణ, బొల్లేపల్లి కిషన్, దుబ్బ సురేష్, కూరెళ్ల శ్రీనివాస్, శంకర్, టీజేయూ అధ్యక్షుడు షానూర్ బాబతదితరులుఉన్నారు.

# జర్నలిస్టులపై కేసులు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు

## జర్నలిస్టులపై అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలి

## కొత్తగూడెం కలెక్టరేట్ ఎదుట నిరసన ఎస్పీకి వినతిపత్రం అందజేత.






**భద్రాద్రి కొత్తగూడెం /అక్షిత న్యూస్.**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ ఎదుట సోమవారం జర్నలిస్టులు పెద్దఎత్తున నిరసన తెలిపారు. రైతులు ఎదుర్కొంటున్న యూరియా కొరత సమస్యను ప్రజల ముందుకు తెచ్చారనే కక్ష్యతో టీ న్యూస్ జర్నలిస్టు సాంబశివరావు, కెమెరామెన్ నాగరాజుపై పోలీసులు పెట్టిన అక్రమ కేసులను భేషరతుగా ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు.టీయూడబ్ల్యూజే%-%143 జిల్లా అధ్యక్షుడు కల్లోజి శ్రీనివాస్, టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జాతీయ కౌన్సిల్ సభ్యుడు జునుమాల రమేశ్, టీడబ్ల్యూఏఎఫ్ రాష్ట్ర నాయకుడు దాసరి కటేశ్వరరావు (డీవీ) నేతృత్వంలో జరిగిన ఈ నిరసనలో జర్నలిస్టులు బహుళంగా పాల్గొన్నారు. అనంతరం వారు కలెక్టర్ కార్యాలయ ఏఓ రామకృష్ణ, జిల్లా ఎస్పీ బి. రోహిత్‌రాజుకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడమే జర్నలిస్టుల ధర్మమని, అలాంటి వారిపై అక్రమ కేసులు మోపడం దారుణమని మండిపడ్డారు. ఇది ప్రజాస్వామ్యానికి, మీడియా స్వేచ్ఛకు గొడ్డలిపెట్టుతో సమానమని వ్యాఖ్యానించారు. "రాష్ట్రపతి, గవర్నర్ల విధులకు ఆటంకం కలిగించిన వారిపై ఎలా కేసులు నమోదవుతాయో, అలాంటి తీవ్రతతోనే జర్నలిస్టులపై కేసులు పెట్టడం సిగ్గుచేటు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయాలనే ఉద్దేశంతో ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని, కానీ మీడియా వెనుకడుగు వేయదని స్పష్టం చేశారు. ఎన్ని ఆటంకాలు వచ్చినా ప్రజల సమస్యలను ప్రపంచానికి చూపించడమే తమ లక్ష్యమని ధృడంగా చెప్పారు. ప్రభుత్వ దమనకాండను ఎండగడుతూ, కేసులు ఉపసంహరించుకోని పక్షంలో జర్నలిస్టులంతా ఏకమై ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

# బతుకమ్మ పండుగ సందర్భంగా హయత్ నగర్ కుమ్మరి కుంట సుందరీకరణ

**రంగారెడ్డి జిల్లా అక్షిత ప్రతినిధి :**
రంగారెడ్డి జిల్లా సెప్టెంబర్ 15 బతుకమ్మ పండుగ సందర్భంగా హయత్ నగర్ మహిళలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి హయత్ నగర్ కుమ్మరి కుంటలో ఉన్నటువంటి గుర్రప్ప డెక్కను సంబంధిత అధికారులతో కలిసి నీటి కలుపు తీయు యంత్రాంగం సహాయంతో శుభ్రం చేయించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ సందర్భంగా హయత్ నగర్ మహిళలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కుమ్మరి కుంట వద్ద విద్యుత్ దీపాలు, మరియు కుమ్మరి కుంట పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండే విధంగా శానిటేషన్ సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో సీనియర్ ఎంటమాలజిస్ట్



మాధవరెడ్డి, ఎంటమాలజీ ఏ ఈ రవీందర్ రెడ్డి, సూపర్వైజర్ కుమార్, బిజెపి డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, బీజేపీ మహిళా మోర్చా సీనియర్ నాయకురాలు పార్వతి, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎర్రవెలి సత్యనారాయణ, పరిసరాల కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



# నైజాం నవాబును గద్దె దించిన చరిత్ర కమ్యూనిస్టులదే

:జమ్ముల




**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** భూమికోసం భుక్తి కోసం పీడిత జన విముక్తి కోసం దున్నేవాడిదే భూమి కావాలని సాగిన మహత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ప్రపంచానికి ఆదర్శం అని సిపిఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి అన్నారు. రైతాంగ తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవ సభ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ అధ్యక్షతన సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని సత్తుపల్లి మండలం యాతాలకుంట గ్రామంలో కొరసా జోగయ్య పెంటమ్మ ల స్థూపం వద్ద జెండా ఆవిష్కరించి వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో జమ్ముల జితేందర్ రెడ్డి మాట్లాడుతూ రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి మగ్దూం మోహియుద్దీన్ షేక్ బందగీ లాంటి ఎందరో మహనీయులు ఆనాటి నైజామును గద్దె దించటానికి సాగించిన మహత్తర తెలంగాణ సాయుధ పోరాటం తెలంగాణలో సామాన్య ప్రజలను సైతం సైనికులుగా చేసి బాంచన్ దొర నీ కాళ్ళు మొక్కుతా అన్న ప్రజల చేత బందూకులు పట్టించిన వీర తెలంగాణ విప్లవ విరోచత పోరాటం వలన నైజాం నవాబును గద్దె దింపి 4500 మంది కమ్యూనిస్టుల రక్తతర్పణం తో పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకి ఉందని చాకలి ఐలమ్మ దొడ్డి కొమురయ్య బందగి లాంటి సామాన్య ప్రజలను సైతం అసమాన్యులుగా మార్చి సాగించిన విరోచత పోరాటం ఎన్నటికీ మరువజాలదని, అట్టి పోరాట చరిత్రను నేటి తరానికి తెలియజేసేందుకు వారోత్సవసభలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు .అదేవిధంగా బిజెపి ,ఆర్ఎస్ఎస్ మతఛాందస వాదులు సాయుధ పోరాటాన్ని కులమతాల పోరాటంగా చిత్రీకరించి తెలంగాణ ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నరసింహారావు మాట్లాడుతూ దేశంలో కమ్యూనిస్టుల అవసరం మరింత ఎక్కువగా ఏర్పడిందని ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టుల యొక్క గొప్పతనం నేటి తరానికి అర్థమవుతుందని రానున్న కాలంలో కమ్యూనిస్టులకు ప్రజలు బ్రహ్మరథం పడతారని అతి తొందరలోనే జరుగుతుందని సాయుధ పోరాటంలో పాల్గొని జైలు పాలైన కొరసా జోగయ్య పెంటమ్మల జీవితాలు ఎన్నటికీ ఆదర్శప్రాయం అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరరావు, పోటు కళావతి ,దండు ఆదినారాయణ ,పోటు పూర్ణ చంద్ర రావు, సత్తుపల్లి మండల కార్యదర్శి తడికమళ్ళ యోబు ,పట్టణ కార్యదర్శి నిమ్మటూరు రామకృష్ణ, పట్టణ సహాయ కార్యదర్శి పాలకుర్తి వీరయ్య, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎస్కే రంజాన్ బి ,సిపిఐ మండల కమిటీ సభ్యులు కొనసా వెంకటమ్మ ,టౌన్ కమిటీ సభ్యులు ఎర్రజల రాజశేఖర్, కోలేటి వెంకటేశ్వర్లు ,మోహన్ ,మాధవి చెరుకుపల్లి శాఖ కార్యదర్శి గడ్డం కృష్ణయ్య, తాటి రాజు ,యువజన సమాఖ్య కన్వీనర్ ఎస్ కే హమీద్, లక్ష్మమ్మ ,రమణ రాజు ,సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### మున్సిపల్ కమిషనర్ రమాదేవి



**కోదాడ అక్షిత ప్రతినిధి** పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో వనమహోత్సవ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమాదేవి ఎం ఈ ఓ ఎండి. సలీం షరీఫ్ పాల్గొని మాట్లాడినారు. ప్రతి విద్యార్థి బడిలో ఇంటి ఆవరణలో మొక్కలు నాటి సంరక్షించాలి పర్యావరణ పరిరక్షణ ద్వారానే మానవ మనుగడ అని తెలిపినారు. పాఠశాల గ్రీనరీ అభివృద్ధి కోసం మున్సిపాలిటీ శాఖ పూర్తి గా సహకరిస్తుందని తెలిపినారు. పాఠశాలలో బడి తోట, ఔషధ మొక్కల పార్కును సందర్శించి విద్యార్థులనుఉపాధ్యాయులను అభినందించినారు. కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధాన ఉపాధ్యాయులు డి. మార్కండేయ,ఉపాధ్యాయులు కోదాడ మున్సిపాలిటీ వనమహోత్సవ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై నిర్మించిన అక్రమ నిర్మాణాల తొలగింపు



**మేడ్చల్, అక్షిత ప్రతినిధి :** వ్యాపారస్తులు రోడ్లపైకి వచ్చి అక్రమ నిర్మాణాలు, స్టాల్స్ ను ఏర్పాటు చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని మేడ్చల్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ రాధాకృష్ణ రెడ్డి హెచ్చరించారు. సోమవారం మేడ్చల్ పట్టణంలోని జాతీయ రహదారి, మార్కెట్ రోడ్డు పై అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన షాపులను, షెడ్ లను జేసీబీ ల సహాయంతో మేడ్చల్ మున్సిపల్ అధికారులు తొలగించారు. మేడ్చల్ పోలీస్ బందోబస్తు మధ్య రోడ్లపై ఉన్న అక్రమ నిర్మాణాలను మున్సిపల్ అధికారులు కూల్చివేశారు. ఈ సందర్భంగా టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ వాహనదారులకు, ట్రాఫిక్ కు ఇబ్బందులు కలవకుండా రోడ్లపై ఉన్న వ్యాపారస్తులు వ్యాపారం చేసుకోవాలని తెలిపారు. ప్రజలకు ఇబ్బంది కలిగేలా రోడ్లపై షెడ్లు, స్టాళ్ల ఏర్పాటు చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజా రవాణాకు ఇలాంటి ఇబ్బందులు కలవకుండా వ్యాపారం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు రోడ్లు, కాలనీలు జలమయం

### వరద నీటిలో పల్లవి స్కూల్, గురుకుల మహిళ డిగ్రీ కళాశాల, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు



**మేడ్చల్, అక్షిత ప్రతినిధి :** గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఉమ్మడి శామీర్ పేట్ మండలంలోని పలు గ్రామాలు జలమయమయ్యాయి. అదేవిధంగా రోడ్లపైకి నీరు వచ్చి చేరడంతో తదితర గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. కాగా ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి రోడ్లన్ని జలమయం అయ్యాయి. తూంకుంట లోని రాజీవ్ రహదారి పక్కన ఉన్న పల్లవి స్కూల్ వద్ద సోమవారం బారీగా వర్షపు నీరు ప్రవహించింది. పల్లవి స్కూల్ పాఠశాల ఆవరణలోకి భారీగా వర్షపు నీరు చేరడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. జేసీబీ సహాయంతో వర్షపు నీటిని బయటికి పంపించేశారు. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని రోడ్డుపైన వర్షపు నీరు భారీగా నిలిచి ఉండడంతో వర్షపు నీటి కారణంగా భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. అదేవిదంగా తూంకుంట మున్సిపల్ పరిధిలోని 15వ వార్డు పోతాయిపల్లి లోని న్యూ కాలనీలో రోడ్లు జలమయం అయ్యాయి. తూంకుంట పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ రోడ్లపైకి భారీగా వరదనీరు చేరి రాకపోకలకు ఇబ్బందులు ఎదురయ్యాయి. శామీర్ పేట్ పేట్ లోని సెట్ పౌల్స్ స్కూల్ కు రాకపోకు నిలిచిపోయాయి.





## మానవ అక్రమ రవాణా, మాదకద్రవ్య నిర్మూలన మన బాధ్యత

### ఇన్స్పెక్టర్ శ్యాంసుందర్




**వరంగల్, అక్షిత బ్యూరో:** సోమవారం ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల లో హనుమకొండ ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో వాలంటీర్లు ఉనికిచర్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి గ్రామంలోకి యాంటీ డ్రగ్ అవేర్నెస్ ర్యాలీని నిర్వహించారు. మాదకద్రవ్యాల వినియోగంపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్, వరంగల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జె. శ్యామ్ సుందర్ హాజరై మాట్లాడుతూ, మానవ అక్రమ రవాణా ద్వారా పిల్లలను బాల కార్మికులుగా భిక్షగాళ్లుగా తయారు చేస్తున్నారని, అమ్మాయిలను మాయమాటలతో లేదా బలవంతంగా వ్యభిచారం, లైంగిక బానిసత్వం వంటి వాటికి గురి చేస్తున్నారని,షీనిని ఎదుర్కోవడానికి అనేక చట్టాలు, పోలీసులు, ప్రభుత్వ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు పనిచేస్తున్నాయని, ఆపదలో ఉన్నప్పుడు టోల్ ఫ్రీ నంబర్లకు 100,1098,1930 కి ఫోన్ చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్, ప్రోగ్రాం అధికారి ఈ కవిత, రామా రత్నమాల, డా. వి మమత, హెడ్మాస్టర్ శ్రీనివాస్ రావు, పోలీస్ సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీజే జిల్లా కార్యవర్గ సమావేశం



ఖమ్మం/అక్షిత బ్యూరో :మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎంపీజే) జిల్లా కార్యవర్గ సమావేశం సోమ వారం ఎంపిజే జిల్లా ప్రధాన కార్యాలయం లో ఘనంగా జరిగింది. సమావేశానికి జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసిమ్ అధ్యక్షత వహించగా భవిష్యత్ కార్యక్రమాల రూపకల్పనపై సభ్యులు చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అనంతరం ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రభుత్వ డ్రైవర్ల సంఘం జిల్లా అధ్యక్షులు ఎంపీజే జిల్లా కోశాధికారి ఎండి హకీమ్ ఇటీవల రిటైర్మెంట్ పొందిన సందర్భంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఆయన సేవలను ప్రశంసిస్తూ కార్యవర్గ సభ్యులు శుభాకాంక్షలు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీజే జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసిమ్ తో పాటు కోశాధికారి ఎండి హకీమ్ కార్యదర్శులు రజబాలి బొగ్గవరపు సతీష్ రఫీక్ జి. శ్రీనివాస్ (ఆర్.ఓ) బుర్ర వెంకటేశ్వర్లు మాజీ కార్పొరేటర్లు కనకం భద్రయ్య దడాల రఘు మీడియా కన్వీనర్ టిఎస్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## నేలకొండపల్లి తహసీల్దార్ కార్యాలయం ముందు ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో ధర్నా

### అన్ని రకాల పెన్షన్స్ పెంచాలని డిమాండ్



ఖమ్మం/అక్షిత బ్యూరో : నేలకొండపల్లి మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి విహెచ్పిఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. సభాధ్యక్షులు మాదాసు వెంకన్న మాదిగ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా మండల ఇంచార్జ్ తోళ్ల సురేష్ మాదిగ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్లు తక్షణమే పెంచాలని ఆయన డిమాండ్ చేశారు.పింఛన్లు పెంచకపోతే లేనిపక్షంలో మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు అనంతరం తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పొట్ట పింజర బాలస్వామి మాదిగ తోళ్ళ వెంకన్న మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి వడ్లమూడి హనుమంతురావు మాదిగ నేలకొండపల్లి టౌన్ అధ్యక్షులు గుండెపొంగు శ్రీకాంత్ మాదిగవిహెచ్పిఎస్ పాలేరు ఇంచార్జ్ కట్టెకోల వెంకటేశ్వర్లు గౌడ్ పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతుల పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే మట్టా

సత్తుపల్లి, అక్షిత న్యూస్: వేంసూరు మండలం కందుకూరు మరియు భరిణిపాడు గ్రామాల్లో రైతులకు వరుణ్ ఆగ్రో టెక్ కంపెనీ వారు సుమారు 3,000 ఎకరాలు రైతులకు 2782 నెంబర్ గల వరి విత్తనాలు అందించటం వల్ల ఆ విత్తనాలు నాటిన వరి రైతుల పంట పొలాలు తీవ్రంగా నష్ట పోయిన విషయం తెలుసుకుని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి , డాక్టర్ మట్టా దయానంద్ సోమవారం రోజు కందుకూరు మరియు భరిణిపాడు రైతుల పొలాలకు నేరుగా వెళ్లి మొలకెత్తని పంటలను రైతులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే మట్టా దంపతులు. అనంతరం రైతులతో కలిసి కందుకూరు గ్రామ పంచాయతీ కార్యాలయం లో అధికారులుతో కలిసి సమావేశం లో పాల్గొన్నారు.అనంతరం భరిణి పాడు గ్రామం లో రైతులతో కలిసి అధికారులతో సమావేశంలో పాల్గొన్నారు అయినా.నకిలీ విత్తనాలు మరియు నష్ట పోయిన రైతుల వివరాలు, పంట పొలాలు గురించి పూర్తి వివరాలను వ్యవసాయ శాఖ అధికారులు ఎడి, ఎఓ, తాహసిల్దార్,ఎండిఓ మరియు సంబంధిత అధికారుల నుండి పూర్తి వివరాలు సమాచారం తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల ప్రభుత్వం అని, నకిలీ విత్తనాల ద్వారా నష్ట పోయిన రైతులకు అన్ని





విధాలా నష్ట పరిహారం అందే విధంగా చూసి రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది అని తెలిపారు.నకిలీ విత్తనాలు తయారు చేసిన కంపెనీలపై మరియు అమ్మిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుంది అని తెలిపారు.వ్యవసాయ శాఖ అధికారులు పూర్తి విచారణ చేసి తగిన నివేదికను వెంటనే ప్రభుత్వానికి అందించాలని ఆదేశించారు.. నకిలీ విత్తనాల ద్వారా నష్ట పోయిన రైతులకు ధైర్యం చెప్పి, రైతులకు అన్ని విధాల పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, వైస్ చైర్మన్ వెంకటప్ప రెడ్డి, వ్యవసాయ శాఖ ఎడి, తాహ, ఎంపీడీఓ, వేంసూరు ఎస్సై, ఎఓ,ఎఇఓ, సెక్రటరీ,ప్రభుత్వ అధికారులు, రైతులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెల్ది జగన్మోహన్ రావు,దొడ్డా శ్రీను, సుబ్బారెడ్డి, యండి ఫైజుద్దీన్,వెంకటేశ్వర రెడ్డి, నాని,కందుకూరు, భరిణి పాడు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ నాయకులు, పాల్గొన్నారు.

## సత్తుపల్లి కాంట్రాక్ట్ కార్మికులతో ఐఎన్టియుసి సభ్యత్వం డ్రైవ్ ప్రోగ్రాం....





సత్తుపల్లి, అక్షిత న్యూస్: స్థానిక సత్తుపల్లి పట్టణం సింగరేణిలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులతో పిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో నిర్వహించే సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతికుమార్ పాల్గొన్నారు. తీగల క్రాంతి కుమార్ మాట్లాడుతూ సింగరేణిలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ద్వారా పనిచేస్తున్న ఉద్యోగుల సంక్షేమానికి ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ యూనియన్ ఎల్లప్పుడూ పనిచేస్తుందని అన్నారు. సింగరేణి సంస్థలో సుమారు 25 ఇరువై ఐదు వేల మంది కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఉన్నారన్నారు. సింగరేణి 136 సంవత్సరాల చరిత్రలో గతంలో ఎన్నడు లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో , సింగరేణి యాజమాన్యంతో మాట్లాడి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు గత ఆర్థిక సంవత్సరం 5000 ఐదు వేల రూపాయలు ఇప్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీ , ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో ఇప్పించామన్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ప్రతి ఒక్కరూ సభ్యత్వం నమోదు చేసుకొని యూనియన్ ఆదరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఐఎన్టియుసి బ్రాంచ్ నాయకులు పిట్ సెక్రటరీలు , అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు , ఆర్గనైజింగ్ సెక్రటరీలు , వివిధ కమిటీ నాయకులు , ఉద్యోగులు , కాంట్రాక్ట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## మహిళా కాంగ్రెస్ 40 వసంతాలు పూర్తి



కొమురవెల్లి అక్షిత న్యూస్: మహిళా కాంగ్రెస్ 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అయినా పూర్ హై స్కూల్ విద్యార్థినీలకు సానిటరీ నాప్కిన్స్ పంపిణీచేసి కేక్ కట్ చేసిన మహిళా కాంగ్రెస్ నాయకులు సోమవారం సిద్ధిపేట జిల్లా కొమురవెల్లి మండలంలో అయినా పూర్ గ్రామంలో మహిళా కాంగ్రెస్ 40 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా హైస్కూల్లో చదువుతున్న విద్యార్థినీలకు సానిటరీ నాప్కిన్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిద్ధిపేట జిల్లా మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ముద్దంలక్ష్మీ మాట్లాడుతూ రానున్న కాలంలో కూడా గవర్నమెంట్ పాఠశాలలో చదువుతున్న పిల్లలకు ప్రతి నెల సానిటరీ నాప్కిన్స్ పంపిణీ చేయడం జరుగుతుందనిఅన్నారు. అందులో భాగంగా మహిళా కాంగ్రెస్ తరపున మా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రానున్నసమాజంలోమహిళలంతా అన్ని రంగాలలో ముందంజలో ఉండాలని మహిళలకు అవసరమైన వసతులు కల్పించేలా తోడ్పడుతానని హామీ ఇచ్చారు. దీనితోపాటు దేశ ప్రధాని అయిన మోడీ ప్రజల ఓట్లను చోరీ చేసి గద్దెనెక్కాడు రానున్న రోజుల్లో మహిళలు అంతా కలిసి ఓట్లతో మోడీకి బుద్ధి చెప్తామనిహెచ్చరించారు. కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి చెరుకుసుమలత,మరి గొట్టే కవిత,దాసర కళావతి, జనరల్ సెక్రెటరీ సందిటి లక్ష్మి, తొడంగలి రజిని, బ్లాక్ ప్రెసిడెంట్ భాగ్యలక్ష్మి, మహిళా కాంగ్రెస్ నాయకులు తాళ్లపల్లి వసంత, ఈగలక్ష్మి, శ్రీరాముల రజిత, దండు బాలమణి, మల్లం లావణ్య, మల్లం అనిత,దండు శ్యామల, కర్రోల్ల భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

